

3

## మెడికల్ కాలేజ్ కాంట్రాక్టర్ ప్రతినిధులతో భేటీ అయిన తుమ్మల




# ప్రజాజ్యోతి

ఖమ్మం

శనివారం 13-4-2024 పేజీలు : 6




- ఖమ్మంలోని పలు డివిజన్లో ప్రచారం
- నీరాజనం పలుకుతున్న జనం

వన్ టౌన్ లోని సంభానినగర్, పార్శిబంధన్ కు చెందిన మద్దినేని వెంకటేశ్వర్లు , నన్నక మధు, అనగని రామారావు ఆధ్వర్యంలో ఆలస్యం శ్రీకాంత్ , జ్యోతి , కృష్ణవేణి , ఇతర నాయకులు తాండ్ర వినోద్ రావు, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ- నరేంద్రమోదీ చేసిన అభివృద్ధి, అమలు పరుస్తున్న అనేక సంక్షేమ పథకాలు చూసి ప్రజలు ఆకర్షితులై భాజపా లోకి భారీగా చేరుతున్నారని చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. అనంతరం వన్ టౌన్ పాకబండ బజార్ లో ప్రచారం చేశారు.

# ఖమ్మం ఎంపీ అభ్యర్థి వినోద్‌రావుకు పెరుగుతున్న ఆదరణ

5



ఖమ్మం ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి

బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు కి రోజు రోఉంజుకి ఆదరణ పెరుగుతోంది. వివిధ పార్టీల నుంచి వందల సంఖ్యలో పార్టీలో చేరుతున్న నాయకులు, కార్యకర్తలతో పాటు సాధారణ ప్రజలు ఆదరించి అక్కున చేర్చుకుంటున్నారు. కొత్తగూడెంలో ప్రముఖ న్యాయవాది జీవీకే మనోహర్ రావు దాదాపు వెయ్యి మంది మద్దతుదారులతో పార్టీలో చేరిన మర్నాడే ఖమ్మంలో గిరిపుత్రులతో భారీగా జరిగిన ఎస్ టీ మార్చా ర్యాలీ పెరుగుతున్న పార్టీ వైభవానికి అద్దంపట్టాయి. శుక్రవారం వినోద్ రావు ఖమ్మంలోని పలు డివిజన్లలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ముస్తఫానగర్ బీజేపీ నాయకులు, అభిమానులు ఆయనను శాలువతో సత్కరించి జై శ్రీరామ్ నినాదాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముస్తఫానగర్ లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలిశారు.

## కరువు...కాంగ్రెస్ రెండు కవల పిల్లలు

**రేవంత్ సర్కారు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నది**

**బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి**

మధిర ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు ఇచ్చి తెలంగాణ ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం మధిర పర్యటన సందర్భంగా స్థానిక బీజేపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను రేవంత్ సర్కారు నిలువునా దగా చేసిందని ఆరు గ్యారెంటీలు వట్టి బూటకమేనని తేలిపోయిందన్నారు. రెండు





లక్షల వ్యవసాయ రుణమాఫీ హామీపై కాంగ్రెస్ నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలని ఆయన చెప్పు డిమాండ్ చేశారు కాంగ్రెస్ కరువు కవల పిల్లలని అనావృష్టితో తెలంగాణ వ్యాప్తంగా రైతన్న పంటలు నిలువునా ఎండిపోతున్నాయని పంట...

మిగతా 5లో...

## ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ఎవరైనా అత్యంత మెజార్టీతో గెలిపించాలి

**సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి**



3

## గురుమూర్తి దంపతులను ఆశీర్వదించిన ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు



**తల్లాడ, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి న్యూస్):**
తల్లాడ మండలంలో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిగాలి విధులు నిర్వహిస్తున్న కంభంపాటి గురుమూర్తికి నిఖితతో వివాహం శుక్రవారం మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో జరిగింది. ఈ వివాహ వేడుక కార్యక్రమానికి తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు హాజరైలి నూతన వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తల్లాడ లిబీఆర్ఎస్ పార్టీ తల్లడ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దుగ్గిదేవర వెంకటలాల్, సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ తల్లాడ మండల ఉపాధ్యక్షులు ఇస్నపల్లి శ్రీనివాసరావు, వాడవల్లి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## మెడికల్ కాలేజ్ కాంట్రాక్టర్ ప్రతినిధులతో భేటీ అయిన తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి**



ఖమ్మం మెడికల్ కాలేజి నిర్మాణం కాంట్రాక్టర్ మరియు బిల్డింగ్ డిజైన్ కన్సల్టెన్సీ ప్రతినిధులతో తుమ్మల భేటీ డిజైన్ బాగుంది కానీ తరగతి గదులు,హాస్టల్ బిల్డింగ్స్, ప్రొఫెసర్స్ క్వార్టర్స్ మరియు స్టాఫ్ క్వార్టర్స్,క్రీడా మైదానం నిర్మాణం కేటాయించిన స్థల ప్రాంగణంలో ఏ బిల్డింగ్ ఎక్కడ నిర్మిస్తే బాగుంటుందనే విషయం కాలేజ్ సూపరిండెంట్ మరియు అధ్యాపక బృందంతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని,వీలైనంత తొందరగా పనులు ప్రారంభించాలని కోరారు. అంతే కాకుండా జిల్లా మైనింగ్ అధికారులతో మాట్లాడి మెడికల్ కళాశాలకు ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని గతంలో ఎవరైతే మట్టి కోసం గుంటలో తవ్వారో వాళ్ళ తోనే గుంటలు పూడ్పించి సదును చేసి ఇవ్వాళ్ళని ఆదేశించారు.

### ఖమ్మం జిల్లా బీజేపీ మాజీ మైనారిటీ అధ్యక్షునికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన తాండ్ర



**ఖమ్మం ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి** : రంజాన్ పర్వదినం సందర్భంగా ఖమ్మం బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ తాండ్ర వినోదరావు స్వయంగా ఖమ్మం జిల్లా మాజీ మైనారిటీ అధ్యక్షులు షేక్ యాకుబ్ పాషా స్థానిక గోపాలపురం లో గల నివాసనికి వెళ్లి వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపటం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ,శ్యామ్ రాథోడ్, చావకిరణ్, పి.వెంకటనారాయణ, గడీల నరేష్లు,1వ పట్టణ పదాధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ఎవరైనా అత్యంత మెజార్టీతో గెలిపించాలి

**సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి**





**తల్లాడ, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి న్యూస్):**
ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఎవరైనా సత్తుపల్లి నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ అందించాలని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కోరారు. శుక్రవారం తల్లాడ మండలం గొల్లగూడెం, అంజనాపురం తెలగవరం గ్రామాల్లో లో ఉపాధి హామీ కూలీలను, గ్రామ ప్రజలను కలుసుకొని జరగనున్న తెలంగాణ రాష్ట్ర పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజారిటీ సత్తుపల్లి నియోజకవర్గం నుండి అందించాలని ప్రజలను కోరారు.

తెలంగాణ రాష్ట్ర 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వెయ్యాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టే పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామ సమస్యలు కూడా తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తాము అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర%శీ%లో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా మంత్రిలు మల్లుబట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర%శీ% లో, జిల్లా లో అభివృద్ధి జరుగుతుంది అని వారికీ ధన్యవాదములు తెలిపారు. అనంతరం కుర్నవల్లి, రామచంద్రపురం గొల్లగూడెం తదితర గ్రామాల్లో పలువురు కుటుంబాలను ఆమె పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల నాయకులు కాపా సుధాకర్, దుండేడి వీరారెడ్డి, గణేషుల రవి, ఎంపీటీసీ కొమ్మినేని ప్రభాకర్, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి, మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, వడ్డే రామారావు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పార్లమెంట్లో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ అభ్యర్థిగా నాకు గాని నా భార్యకు గాని సీటు కేటాయించాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్**





**ఖమ్మం ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి**
పార్లమెంట్లో ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా మాదిగలకు కేటాయించాలని గత 50 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్నము అని తెలంగాణ స్టేట్ మొత్తం మీద మరియు జిల్లాలలో , రాష్ట్రంలో ఎక్కడ కూడా మాదిగలకు లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సీటు కేటాయించలేదని గతంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు . తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పార్లమెంట్లో నాకు లేదా నా భార్యకు ఎంపీ సీటు కేటాయింపు కోసం అభ్యర్థన . కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నుంచి టీపీసీసీ కార్యదర్శి వరకు వివిధ హోదాల్లో కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో కూడిన సేవలు అందిస్తున్నామని ఖమ్మం జిల్లా , ఖమ్మం నగరానికి చెందిన వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్ రాష్ట్రానికి సమర్పిస్తున్నాను . మా కుటుంబం 60 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీపై అపారమైన విశ్వాసం ఉంచింది మరియు దాని సిద్ధాంతాలకు అంకితం చేయబడింది , ప్రజల సంక్షేమం మరియు మెరుగైన జీవనోపాధికి బాటలు వేయడానికి దాని సామాజిక ఎదుగుదల కోసం కృషి చేస్తోంది . మా నాన్న , అన్నయ్య వక్కలగడ్డ ఆదాం ఎమ్మెల్యేగా విలువైన సేవలు అందించి 1982లో అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ కోసం తొలిసారిగా గళం విప్పారు . 2023 ఎన్నికల సమయంలో సత్తుపల్లి 116 నియోజకవర్గం ఎమెల్యే అభ్యరిగా పోటీ చేసిన నేను కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వలేదని మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. అయినప్పటికీ , నేను గెలిచిన అభ్యర్థి శ్రీమతి కోసం పట్టుదలతో పనిచేశాను . ఎమ్మెల్యేగా గెలుపొందిన మట్టా రాగమయి . ఖమ్మం జిల్లాలో రెండు ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గాలు ఉండగా , వాటిని మాల మిత్ర వర్గాలకు కేటాయించారు . ఉదాహరణకు , మధిర నియోజకవర్గం 114లో , మాల దాసరికి చెందిన శ్రీ బత్తిని విక్రమార్క గెలిచారు , అయితే మాల దాసరి జనాభా 5000 కంటే తక్కువ . అదేవిధంగా , సత్తుపల్లి నియోజకవర్గం 116లో పైన పేర్కొన్న శ్రీమతి మట్టా రాగమై , ఆది – ఆంధ్రకు చెందినది , ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ నుండి , మరియు ఆమె ఆది – ఆంధ్రా జనాభా కూడా తెలంగాణ రాష్ట్రంలో 5000 కంటే తక్కువ . అందుచేత దళితుల్లో 75% ఉండటాన్ని గమనించాలి . తెలంగాణ రాష్ట్రం మరియు ఖమ్మం జిల్లాలో ఉన్న సంఘం చమర్కు చెందినది . (మాదిగ) సంఘం , ఇది ఎన్నికల ఫలితాలలో నిర్ణయాత్మక కారకంగా మారుతుంది . మాదిగ (చామర్) సామాజికవర్గం ఎమ్మెల్యే , ఎంపీ స్థానాలతో సహా ఎన్నికల్లో ఎలాంటి ప్రాధాన్యతను పొందకుండా మొదటి నుంచి విస్మరిస్తూనే ఉంది . తెలంగాణ రాష్ట్రంలో మాదిగ (చామర్) సామాజికవర్గానికి ప్రాతినిధ్యం లేదు , ప్రాతినిథ్యం కోసం జరిగిన ఎన్నికల్లో మాకు న్యాయం జరగలేదు . నా భార్య శ్రీమతి అని కూడా చెప్పాలనుకుంటున్నాను . వక్కలగడ్డ రూప , ఖమ్మం జిల్లాలోని కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు . ఖమ్మం పార్లమెంట్ సెగ్మెంట్లో 3,00,000 మంది ఓటర్లు , నా భార్య సామాజికవర్గం (కమ్మ) కు చెందిన దాదాపు 2,00,000 మంది ఓటర్లు ఉన్నందున మా ఇద్దరి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీపై చిరకాల విశ్వాసం ఉంది . మా కుటుంబ నేపథ్యం , కాంగ్రెస్ పార్టీకి మేము అందించిన సేవలు మరియు నా స్వంత కుల బలాన్ని దృష్టిలో ఉంచుకుని , నేను శ్రీమతికి ఒక ముఖ్యమైన అవకాశాన్ని అందించగలనని నమ్ముతున్నాను . సోనియా గాంధీ ఎంపీగా గెలుపొందాలి . నేను అన్ని ఒక , %బా.ు% మరియు %దీ.జ% కమ్యూనిటీల మద్దతును పొందగలను , కులం మరియు మతం లేని సమాజాన్ని స్థాపించడానికి వారి ఓట్లను ఉపయోగించుకుంటాను . ఇది సమాన సమాజాన్ని ఏర్పరచడానికి మరియు నాకు లేదా నా భార్య శ్రీమతికి అవకాశం కల్పిస్తుంది . ఖమ్మం స్థానిక కమ్మ సామాజికవర్గానికి చెందిన వక్కలగడ్డ రూప 2024లో జరగనున్న ఎంపీ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయనున్నారు అని తెలిపారు.

# నిర్ణీత గడువులోగా భారత ఆహార సంస్థకు బియ్యాన్ని చేరవేయాలి మిల్లర్లకు అదనపు కలెక్టర్ సూచన



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్12 ప్రజాజ్యోతి**
నిర్దేశిత గడువులోగా రైతుల నుంచి సేకరించిన ఖరీఫ్ ధాన్యం నిల్వలను మరాడించి బియ్యంని భారత ఆహార సంస్థ ఎఫ్సీఐకి తరలించాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం మంగళ గూడెం గ్రామం సత్య నారాయణ సిల్కి రైస్ మిల్, కూసుమంచి మండలం దక్షిణామూర్తి రైస్ మిల్లు, నేలకొండపల్లి మండలం సహస్ర ట్రేడర్స్, ముదిగొండ మండలం శ్రీ సత్య సాయి రైస్ మిల్ లను అదనపు కలెక్టర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మిల్లు యజమానులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ధాన్యము మరాడించి బియ్యంను భారత ఆహార సంస్థకు చేరే విధంగా మిల్లర్లు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించని మీల్లులపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. మిల్లుల యాజమాన్యం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆయన తెలిపారు.

# ఎన్జీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం ట్రస్ట్ బృందం వితరణ



**తల్లాడ, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన మారత్తమ్మ సేవ సంస్థ చైర్మన్ ఇస్నపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం ట్రస్ట్ సభ్యులు శుక్రవారం పేదలకు వితరణ చేశారు. ఖమ్మం స్థానిక పట్టణానికి చెందిన కొందరు ముస్లిమ్ సోదరులు సామాజిక కార్యకర్తలు రంజాన్ పండుగ సందర్భంగా ఎన్కూర్ మండలం కొత్త మేడేపల్లి,, గ్రామానిక చెందిన 60కుటుంబా 400మంది గిరిజన కోయ ఆదివాసీ మహిళలకు, చిన్నారులకు ,పల్లీలు, బెల్లం, పల్లీ పట్టి, రొట్టెలు, బిస్కెట్స్, చాక్లెట్స్, చెనగా నూనె, సున్నుండలు,వస్త్రములు, మరియు బియ్యం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్ర్యమంలో జావీద్, మోహన్, రాధాకృష్ణ, రంజిత్, రామ కృష్ణ,దిలీప్, అభినవ కుమార్, అర్ కే,సైధమ్మ, చుక్కమ్మ, బీమ్లీ, ఉంగి, ఐత, గంగా, మల్లా, సమ్మక్క, డొక్రి, గంగ రాజ్, శుక్కయ్య, సమ్మయ్య, జోగా, నందా తదితరులు పాల్గొన్నారు.

# పూసపల్లి కుట్ర కేసు ఎత్తివేయాలి

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గిరి డిమాండ్



**బోనకల్, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి:**
సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పూసపల్లి కుట్ర కేసు ఎత్తివేయాలని లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు ఎం గిరి మాట్లాడుతూ తెలంగాణలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకత్వం 24 మంది పై కుట్ర దేశద్రోహం కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజా పాలన అందిస్తామని స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తామని ఎన్నికల ముందు చేసిన వాగ్దానం మరిచి తమ వర్గ స్వభావం మారదని నిరూపించుకుంది ప్రజలకు ఇచ్చిన హామీలు పై దృష్టి పెట్టకుండా ప్రజా ఉద్యమాలపై నిర్బంధ ఖండను ప్రయోగిస్తుందని గత పాలకుల పాతదారిలోనే నడుస్తుందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో నమోదైన ఉ.పా కేసులు అన్నిటిని రద్దు చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెచ్చిన పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ 1992 ని రాష్ట్రంలో ఎత్తివేయాలని ప్రజల ఆకాంక్షలు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగించాలని ఏజెన్సీ గ్రామాల్లో గాలింపు నిత్యం జరుగుతున్న కూబింగు చర్యలు నిలిపేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీని ప్రజల్లో బదనాం చేసే విధంగా కొందరు అధికారులు పనిగట్టుకొని నిషేధ పార్టీగా ప్రచారం చేయటాన్ని ఖండిస్తున్నామని గత 55 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ పై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. గత నెల రోజుల నుంచి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలో తీవ్ర నిర్బంధం కొనసాగుతుందని బూటకపు ఎన్కౌంటర్లు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి వాటిపై న్యాయ విచారణజరిపించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలు మానుకోవాలని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజల్లో విభజన కు దారిదిస్తుందని దానివల్ల దేశ ప్రజలు తీవ్రంగా నష్టపోతారని విభజన రాజకీయాలను మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పెద్దప్రోలు వెంకటేశ్వర్లు పి వై ఎల్ జిల్లా నాయకులు పులుసు రవి గోవిందరావు,గోపి సన్నీ బన్నీ నాగేంద్రమ్మ కృష్ణవేణి జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జె.వి.ఆర్, కె.ఓ.సి సింగరేణి సెక్యూరిటీ విధి విధానాలపై ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శంకర్ ఆకస్మిక తనిఖీ

**సత్తుపల్లి, ఏప్రిల్ 13:( ప్రజాజ్యోతి)**



జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ మైన్ మరియు కిష్టారం ఓపెన్ కాస్ట్ మైన్ సెక్యూరిటీ పహార పోస్టులను ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రాత్రి,పగలు విధులకు హాజరవుతున్న సెక్యూరిటీ గార్డ్స్ రక్షణతో కూడిన విధులను నిర్వర్తించాలని తద్వారా ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని సూచించారు. ఎండలు విపరీతంగా పెరుగుతున్న వేళ ప్రతి సెక్యూరిటీ చెక్ పోస్ట్ లో మంచినీటి సదుపాయం ఉండేలా చూడాలని జె.వి.ఆర్ ఓ.సి సీనియర్ ఇన్స్పెక్టర్ అజముద్దీన్ ను ఆదేశించారు. ద్విచక్ర వాహనంపై విధులకు హాజరవుతున్న సెక్యూరిటీ గార్డ్స్ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ జమిందార్ దేవదానం, విజేందర్, సీనియర్ సెక్యూరిటీ గార్డ్స్ జోసెఫ్, సుభాని ప్రైవేట్ సెక్యూరిటీ కండె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతాల్లో సౌకర్యాల కల్పనకు నిధుల కొరత

**నీటి వనరుల ఏర్పాటు,అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఇబ్బందులు**



**ఏన్కూరు, ప్రజాజ్యోతి ,ఏప్రిల్ 12:** అటవి ప్రాంతాల్లో సౌకర్యాల కల్పనకు నిధుల కొరత అడ్డంకిగా మారింది. వేసవికాలం వచ్చిందంటే అడవి ప్రాంతాల్లో నీటి వనరులు ఏర్పాటు, అగ్ని ప్రమాదాల నియంత్రణ అనేది అధికారులకు, సిబ్బందికి ఒక సవాలుగా మారింది. వన్య ప్రాణులుదాహం పూర్తిస్థాయిలో తీర్చాలన్న, అగ్ని ప్రమాదాలను నియంత్రించాలన్న సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. తల్లాడ అటవీ రేంజ్ పరిధిలో తల్లాడ ,ఏన్కూరు ,వియం బంజర ,కల్లూరు, వైరా తదితర మండలాల్లో సుమారు 14 వేల హెక్టార్ల అటవీ ప్రాంతం విస్తరించి ఉన్నది. కనక గిరి రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఇది విస్తరించి ఉన్నది వేసవికాలంలో ప్రతి ఏటా అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. వీటిని సకాలంలో నియంత్రించేందుకు సరిపడ ఫైర్ బ్లోయర్స్ ,ఫైర్ ఫైటిగ్ పరికరాలు లేకపోవడంతో జరగాల్సిన నష్టం జరుగుతున్నది. వన్య ప్రాణుల దాహం తీర్చేందుకు నీటి వనరుల ఏర్పాటు కూడా సిబ్బందికి ఇబ్బందిగానే మారింది. నీటి కుంటలను ఏర్పాటు చేసినప్పటికీ వాటిని నింపేందుకు అటవీశాఖ దగ్గర వాటర్ ట్యాంకర్లు కూడా సరిపడ లేవు ,సోలార్ బోర్వెల్స్ కూడా కావాల్సినన్ని లేకపోవడంతో వన్య ప్రాణుల దాహార్తిని పూర్తిస్థాయిలో తీర్చలేక పోతున్నారు .నిధుల కొరత మూలంగా ఈ సమస్యలు ఏర్పడుతున్నాయి .ప్రభుత్వం సరిపడా నిధులు మంజూరు చేసి వన్య ప్రాణుల దాహం తీర్చేందుకు ,అగ్ని ప్రమాదాలు నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## నూతన దంపతులను ఆశీర్వదించిన దగ్గుల శ్రీనివాసరెడ్డి, జర్నలిస్టులు

**తల్లాడ, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి న్యూస్):**



తల్లాడ మండలంలో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కంభంపాటి గురుమూర్తికి నిఖితతో వివాహం శుక్రవారం మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో జరిగింది. ఈ వివాహ వేడుక కార్యక్రమానికి తల్లాడ బీఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. అదేవిధంగా తల్లాడ మండల సీనియర్ జర్నలిస్టు ఎండి బహుదూర్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జర్నలిస్టులు గుడిపల్లి నారాయణ, దేవబత్తిని సీతారాములు తదితరులు ఉన్నారు.

# కరువు...కాంగ్రెస్ రెండు కవల పిల్లలు

**రేవంత్ సర్కారు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నది**

**బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి**




**మధిర ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి**
అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు ఇచ్చి తెలంగాణ ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం మధిర పర్యటన సందర్భంగా స్థానిక బీజేపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను రేవంత్ సర్కారు నిలువునా దగా చేసిందని ఆరు గ్యారెంటీలు వట్టి బూటకమేనని తేలిపోయిందన్నారు. రెండు లక్షల వ్యవసాయ రుణమాఫీ హామీపై కాంగ్రెస్ నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలని ఆయన చెప్పు డిమాండ్ చేశారు కాంగ్రెస్ కరువు కవల పిల్లలని అనావృష్టితో తెలంగాణ వ్యాప్తంగా రైతన్న పంటలు నిలువునా ఎండిపోతున్నాయని పంట నష్టపరిహారాన్ని ఎకరాకు 25 వేల రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భరోసా పేరుతో ఎన్నికల సమయంలో ఉదరగట్టిన కాంగ్రెస్ నాయకులు ముఖం చాటేసి తిరుగుతున్నారని పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారానికి వస్తే కాంగ్రెస్ నాయకులను ఎక్కడకక్కడ రైతులు వ్యవసాయ కూలీలు, నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే నరేంద్ర మోడీ 400 పార్లమెంటు సీట్లు గెలిచి ప్రధానమంత్రి గా చరిత్ర సృష్టించనున్న నేపథ్యంలో ఖమ్మం పార్లమెంటులో కూడా బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ బిజెపి కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు బిజెపి జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు మధిర పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు యువమోర్చ జిల్లా కార్యదర్శి కాసినా నాగభూషణం పట్టణ ప్రధాన కార్యదర్శులు బియ్యవరపు రామకృష్ణ, పగడాల నాగేంద్రబాబు ఉపాధ్యక్షులు మాదిరాజ్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## మానుకోటలో పాగా వేసేదెవరో

**మహబూబాబాద్,ఏప్రిల్12:** మహబూబాబాద్‌లో ఇప్పుడు గట్టి పోటీ ఎదురువుతోంది. ఇక్కడ పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులు గతంలో ఎంపిలుగా గెల్చినవారే. ఇక బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి బిజెపిలో చేరిన ప్రొఫెసర్ సీతరామ్ నాయక్ గట్టి పోటీని ఇస్తున్నారు.. ఈ నేపథ్యంలో ఎస్‌టిలకు రిజర్వ్ స్థానమైన మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో పోటీ రసవత్తరంగా మారనున్నది. బిఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపి మాలోత్ కవితకు ఆ పార్టీ మరోమారు టికెట్ కేటాయించింది. కాంగ్రెస్ నుంచి కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ అభ్యర్థిగా ఖరారయ్యారు. బిఆర్ఎస్ మాజీ ఎంపి సీతారాం నాయక్‌ను పార్టీలోకి తీసుకొని బిజెపి తమ అభ్యర్థిగా ప్రకటించింది. ఈ ముగ్గురు కూడా నియోజకవర్గానికి పాత కాపులే కావడంతో పోటీ ఆసక్తి గొల్పుతున్నది. ప్రధాన పార్టీల అభ్యర్థులుగా ఖరారు కావడంతో ఎన్నిక ఆసక్తి కలిగిస్తున్నది. అయితే హబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆదివాసీల ఆందోళన ప్రధాన పార్టీల అభ్యర్థులను కలవరపెడుతున్నది.

# ఖమ్మం ఎంపీ అభ్యర్థి... (మొదటిపేజీ తరువాయి)



ప్రచారంలో భాగంగా స్థానిక బుడబుడగ జంగాల నాయకులు వినోద్ రావు కి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో బుడబుడగ జంగాల నాయకుడు కొండపల్లి వెంకటేష్ మాట్లాడుతూ అయిదు వందల సంవత్సరాల అయోధ్య రామ మందిర కలను నెరవేర్చిన నరేంద్రమోదీ నే మళ్ళీ మనం ప్రధాన మంత్రిగా గెలిపించుకోవాలన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన చెప్పారు. గత పది సంవత్సరాలుగా మోదీ సారథ్యంలో బీజేపీ ప్రభుత్వం కుల మత బేధాలు లేకుండా ముఖ్యంగా పేద బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలుపరిచిందన్నారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలో మార్తి నేని ప్రసాద్ ఆధ్వర్యంలో వన్ టౌన్ బ్రాహ్మణ బజార్ లో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ బజార్ ప్రజలు వారికున్న సమస్యల గురించి వివరించారు. అనంతరం వినోద్ రావు మాట్లాడుతూ ఈసారి తనకి అవకాశం ఇస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని దక్షిణ అయోధ్యగా పిలవబడే మన భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానాన్ని కేంద్రం నుండి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని వారికి తెలిపారు. అలాగే గత పాలకులు వన్ టౌన్ లో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఈసారి పది సంవత్సరాల మోదీ గారి పాలన చూసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ జిల్లా ఉపద్యక్షురాలు మందా సరస్వతి ,ఖమ్మం వన్ టౌన్ అధ్యక్షులు పి. వెంకట్ నారాయణ ,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాపని నాగ , గడ్డం అశోక్ ఆకుల మురళి , బండారు శ్రీనివాస్ , మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.ఆ తర్వాత వినోద్ రావు ప్రచారంలో భాగంగా కమాన్ బజార్ , కస్బా బజార్ , బొమ్మన సెంటర్ లోని వీధివీధిన తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. చిరు వ్యాపారులను కలిసి వారికి కేంద్రం ఇస్తున్న పథకాల గురించి వివరించారు. ఇన్ని సంవత్సరాలు అధికారంలో ఉండి అవినీతితో కూరుకుపోయిన బీఆర్ఎస్ , కాంగ్రెస్ నాయకులను ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కి ఓటు వేసి తనని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గల్లా సత్యనారాయణ అల్లిక అంజయ్య, మంద సరస్వతి, బోయినపల్లి చంద్రశేఖర్, వీరవల్లి రాజేష్ గుప్తా, పిల్లలమర్రి వెంకటనారాయణ, డీకొండ శ్యాంసుందర్, గడీల నరేష్, పాలెపు రాము, ఊరకొండ ఖాదర్ ఫణి కుమారి, మన్యం నాగమణి, వ్యగలం జగదీష్, పాలాది దుర్గా ప్రసాదు, పాలాది నర్మదా తదితరు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టుకోసం బిఆర్ఎస్..ప్రతిష్ట కోసం బిజెపి

**- నగరపరిధిలో పార్లమెంట్ సీట్లపై గురి**

**- నగరంలో పాగా వేయాలన్న ఆలోచనలో రేవంత్ - మూడు సీట్లను గెల్చుకోవడంపై మూడు పార్టీల దృష్టి**

**హైదరాబాద్,ఏప్రిల్12** మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్,రంగారెడ్డి పరిధిలో బిఆర్ఎస్ అత్యధిక సీట్లను సాధించింది. ఈ క్రమంలో పార్లమెంటులో తమదే విజయం అన్న ధీమాలో ఉంది. అధికార కాంగ్రెస్ కూడా పావులు కదుపుతోంది. నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో నేతలను పార్టీలో చేర్చుకుంది. ఈ క్రమంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్‌లు కూడా ఆయా స్థానాల్లో పట్టు నిలుపుకునేందుకు ఆరాటపడుతున్నాయి. నగరంతో పాటు, రంగారెడ్డి పరిధిలో హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. అన్ని స్థానాలకు అబ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ హైదరాబాద్ స్థానాన్ని పెండింగ్‌లో ఉంచింది. సికింద్రాబాద్‌లో ప్రకటించినా దానం నాగేందర్ ప్రచారాన్ని ముమ్మరం చేయడం లేదు. ఆయన అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ అధిష్ఠానానికి అనుమానం ఉండడమే ఇందుకు కారణం. అక్కడ అభ్యర్థిని మారుస్తారన్న ప్రచారం సాగుతోంది. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఒక్క స్థానం గెలువలేకపోయింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ 16, బీజేపీ ఒకటి, ఎంఐఎం 7 స్థానాలను దక్కించుకున్నాయి. గ్రేటర్‌లో పట్టు లేకపోవడంతో అధికార కాంగ్రెస్ తాజా పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల స్థానాలను కైవసం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. ఇందుకనుగుణంగా ఆయా సెగ్మెంట్లలో బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపింది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్‌లో మెజార్టీ సీట్లను పొందిన తాము పార్లమెంట్ ఎన్నికల్లో కూడా పైచేయి సాధిస్తామని బీఆర్ఎస్ నేతలు ధీమాగా ఉండగా, దేశవ్యాప్తంగా బీజేపీ గాలి వీస్తున్నందున ఆ మూడు స్థానాలతోపాటు ఈసారి హైదరాబాద్ ఎంపీ సీటును కూడా కైవసం చేసుకుంటామని కాషాయ నేతలు ధీమాను ప్రదర్శిస్తున్నారు. ఈ క్రమంలో పట్టు నిలుపుకునేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్, పాగా వేయాలని బిజెపి తహతహ లాడుతోంది. గ్రేటర్ హైదరాబాద్‌లో మూడు ఎంపీ సీట్లపై కమలంపార్టీ దృష్టి పెట్టింది. ఈసారి మూడు స్థానాలను కైవసం తీసుకునే దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో మూడు చోట్ల బలమైన అభ్యర్థులనే బరిలోకి దింపింది. ముగ్గురు అభ్యర్థులు అప్పుడే విస్తృతంగా తమ నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. అన్ని పార్టీల కంటే బీజేపీ ప్రచారంలో ముందంజలో ఉంది. ముగ్గురు అభ్యర్థులు ఇప్పటికే ఒకసారి సెగ్మెంట్‌ను చుట్టేశారు. ఎన్నికలకు సమయం ఎక్కువగా ఉండడంతో ఎక్కువ సార్లు ఓటర్లను కలుసుకోవడం, పర్యటనలు, సమావేశాలు, మార్నింగ్, ఈవినింగ్ వాక్‌లు, బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్‌లో సిట్టింగ్ ఎంపీ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పోటీ చేస్తుండడంతో ఇక్కడ ఆయన గెలుపుపై ధీమాగా ఉన్నారు. కిషన్‌రెడ్డి ఇప్పటికే పలుమార్లు సికింద్రాబాద్ సెగ్మెంట్‌లోని అని నియోజకవర్గాల్లో పర్యటించారు. ఓటర్లను కలుసుకుని మోదీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారు. రెండోసారి పోటీ చేస్తుండడంతో ఆయనకు ఈ నియోజకవర్గంపై పట్టు ఉంది. తనకు ఉన్న పరిచయాలను వినియోగించు కుంటున్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో టికెట్ కేటాయించినప్పటీ నుంచి అభ్యర్థి ఈటల రాజేందర్ విస్తృతంగా కార్యకర్తల సమావేశాలు, కార్నర్ మీటింగ్‌లు, స్థానిక సంఘాలు, కుల సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.